క్లుప్తంగా

పాలడుగు వాసికి అవార్డు



అవార్డు అందుకుంటున్న పార్థసారథి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన పార్థసారథికి జాతీయ స్థాయి మహానంది పురస్కారం దక్కింది. ఈ అవార్డును నెల్లూరు జిల్లాకు చెందిన తెలుగు సంస్కృతి, సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారణాసి నాగేశ్వరచారి, ప్రముఖ రచయిత్రి సూరేపల్లి విజయ, ఆ సంస్థ సలహాదారుడు మానేపల్లి నర్సింహాచార్యుల పాల్గొని అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న భక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు శనివారం 14వరోజు కొనసాగాయి. ఆలయంలోని ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు, పూలతో అలంకరించారు. వేడుకల్లో తహసీల్దార్ చిలుకూరి లాల్‌బహదూర్, ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, అర్చకుడు గోపిచార్యులు, దూశర్ల నరేందర్‌రావు, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, నర్సింహాచారి, యశ్వంత్, మహిళలు పాల్గొన్నారు.

అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



విద్యార్థులకు ప్లేట్లు, బాటిళ్లు పంపిణీ చేస్తున్న శ్రీ వైష్ణోదేవి ఫౌండేషన్ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో శ్రీ వైష్ణోదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుత్త వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్త అమిత్‌రెడ్డి జన్మదిన వేడకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్త యువసేన అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ చైర్మన్ పన్నాల రవీందర్‌రెడ్డి, చిలువేరు రమేష్, గుదె లింగస్వామి, రాజశేఖర్‌రెడ్డి, గోపి, వెంకటేశం, గణేష్, తదితరులున్నారు.

దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట : మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ సీహెచ్ నర్సింహాచారి శనివారం తెలిపారు. జనవరి 6వరకు ఆన్‌లైన్ ద్వారా రూ.100రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అడ్డగూడూర్ : మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024–25విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల సాంఘీక సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాల్ ఎస్.రూప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమర్‌నాథ్ పాల్గొని సుమారు 200మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి నెమూరు అశోక్‌కుమార్ గౌడ్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చెన్నై లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, బాలయ్యయాదవ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం

- ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత



చౌటుప్పల్ : లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి మహతీవైష్ణవి, న్యాయవాదులు

ఆలేరురూరల్ : లోక్ అదాలత్‌తో కేసులు సత్వర పరిష్కారం అవుతాయని ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్‌ల ద్వారా కాలయాపన, ఖర్చులు ఉండవని, ఇరువర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి, న్యాయవాదులు సీస శ్రీనివాస్, సాయికృష్ణ, రవికుమార్, సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ వెంకటశ్రీను, రమేష్, పాల్గొన్నారు.

రాజీమార్గంతో విజయం సాధిస్తారు

చౌటుప్పల్ : వివిధ కేసుల్లోని కక్షిదారులు రాజీపడడంతోనే ఇరువురూ కూడా విజయం సాధిస్తారని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి అన్నారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కక్షిదారులు లోక్‌అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1203 కేసుల రాజీలో జిల్లాలోనే చౌటుప్పల్ న్యాయస్థానం ప్రథమ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో ఏపీపీ వెంకట్‌అవినాష్, న్యాయవాదులు వాకిటి నర్సింహారెడ్డి, ఎలమోని శ్రీకాంత్, బాల్యం వెంకటాచలపతి, ఎస్ఆర్.భిక్షపతి, పిట్టల భిక్షం, జెల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న సూర సుమలత

భువనగిరి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి నోటీసు



అవిశ్వాస నోటీసు అందజేస్తున్న కౌన్సిలర్లు, మహిళా కౌన్సిలర్ల భర్తలు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో అవిశ్వాస ముసలం నెలకొంది. ఇందులో భాగంగా చైర్మన్, వైస్‌చైర్మన్‌ను గద్దెదింపడం కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఏకమయ్యారు. వారిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కౌన్సిలర్లు కలిసి నోటీసు అందజేశారు. మున్సిపాలిటీలో 35మంది కౌన్సిలర్లు ఉండగా, 31మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణంలో సంతకాలు చేసి అదనపు కలెక్టర్‌కు అందజేశారు. సంతకాలు చేసిన వారిలో 16మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు, 9మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 6గురు బీజేపీ కౌన్సిలర్లు ఉన్నారు. సోమవారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం ప్రకటిస్తానని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో శనివారం వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన కొంతం జంగారెడ్డి–అండాలమ్మల జ్ఞాపకార్థం వారి మనవడు కొంతం భాస్కర్‌రెడ్డి 200మందికి దుప్పట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొంతం నరసింహారెడ్డి, లలిత, రామకృష్ణారెడ్డి, శ్రీహరి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, సింహాచలం, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : పట్టణంలోని శ్రీకన్యక పరమేశ్వరాలయంలో శనివారం వనిత శైవక్షేత్రం ఆధ్వర్యంలో మన అమ్మ – మన సారే కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులు సామూహికంగా వడిబియ్యం పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొక్కరు వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మాట్లాడుతున్న విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి : నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ చరిత్రలోనే కనివిని ఎరగని రీతిలో తనను గెలిపించి విజయాన్ని అందించిన ఆలేరు ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెపు సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్ బాబునాయక్, మహిళ అధ్యక్షురాలు ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, వెంకటేశ్‌యాదవ్, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలి

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. ఎమ్మెల్యే ఐలయ్య శనివారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి ఆలేరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఆయన వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, దుంబాల వెంకట్‌రెడ్డి, ఉపేందర్ ఉన్నారు.

ఏడాదిలోపు ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నాయకులు

రామన్నపేట : ఏడాదిలోపు ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలను పూర్తి చేయించే బాధ్యత తనదేనని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి ప్రతీపౌరుడిపై రూ.3లక్షల భారం మోపారన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. చిట్యాల–భువనగిరి రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించే పనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతకం చేశారని, రామన్నపేట–అమ్మనబోలు రోడ్డును రెండు లేన్లుగా విస్తరించడానికి, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ర్యాలీలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, మందడి రవీందర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, ఎండీ జమీరొద్దిన్, ఊట్కూరి నర్సింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు శిరీషాపృథ్వీరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం, పోరాటమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం




భువనగిరిటౌన్ : ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సంఘం నాయకులు, విద్యార్థులు

భువనగిరిటౌన్ : అధ్యయనం, పోరాటమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ సంఘం ముందుకెళ్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో శ్రీ విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మాజీ నాయకులు జిట్టా ధనాప్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు బుగ్గ ఉదయ్, నాయకులు సాయి, అజయ్, అచ్యుత్, మాధవి, కవిత, అఖిల, రజిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో దాసరి ప్రకాష్, రాజ్‌పెరియార్, మనోజ్, వివేకానంద, శివసాయి, ఇందిరాప్రియదర్శిని, శ్రియరెడ్డి, దినేష్, హాసిని, శ్రావణ్, వెంకట్, సాగర్, అవంతిక, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ అక్షింతల ఊరేగింపు



యాదగిరిగుట్ట : గుండ్లపల్లిలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

యాదగిరిగుట్ట : పట్టణంలోని కొత్త గుండ్లపల్లిలో అయోధ్య శ్రీరామజన్మభూమి నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను శనివారం స్థానికులు ఊరేగింపు నిర్వహించారు. ఈ అక్షింతలను గుండ్లపల్లిలో ఊరేగింపు నిర్వహించి హనుమాన్ ఆలయంలో ఉంచారు. కార్యక్రమంలో వెంకటయ్య, హేమేందర్, సంతోష్, నరేష్, కృష్ణ, భాస్కర్, పాండు, కుమార్, మహేష్, చందు, లక్ష్మణ్, నిశాంత్, ప్రవీణ్, మహిళలు, భజన బృందాలు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎం) : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఈనెల 6న శ్రీఅయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్‌గౌడ్, యాస లక్ష్మారెడ్డి, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



వలిగొండ : ప్రజా పాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



రామన్నపేట : గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



బొమ్మలరామారం : కాండ్లకుంటతండాలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండ : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ఎంపీపీ బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు

భువనగిరి రూరల్ : ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అనాజీపురం, తుక్కాపురం గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనాజీపురం – జంపల్లి రోడ్డుపై కల్వర్టు నిర్మాణానికి అనుమతులు లభించాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేష్, నోముల పద్మ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరణకు కృషి : ఎమ్మెల్యే వేముల

రామన్నపేట : డీలిమిటేషన్‌లో రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరణకు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రామన్నపేట, ఇంద్రపాలనగరంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, కాటెపల్లి సిద్దమ్మయాదయ్య, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షినిచంద్రశేఖర్, పూస బాలమణిబాలనర్సింహ, తహసీల్దార్, ఎంపీడీఓ పాల్గొన్నారు.

గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

బొమ్మలరామారం : ప్రజా పాలన గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి సిబ్బందికి సూచించారు. మండలంలోని కాండ్లకుంటతండాలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రౌండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతికుమార్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్, సర్పంచ్‌లు మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, రాంపల్లి మహేష్‌గౌడ్, హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్ : ప్రజా పాలన అర్హులైన ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురంలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన మండలంలో శనివారం మూడో రోజు కొనసాగింది. పోతిరెడ్డిపల్లెలో ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లిఖార్జున్ గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గనగాని మాధవి, ఆకుల సరిత, కొమిరెల్లి రాంరెడ్డి, ఎర్ర గీత, ఎంపీడీఓ నిరంజన్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ, ఎంపీఓ, ఏపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు అన్నారు.

శనివారం మండలంలోని కొలనుపాక, మున్సిపాలిటీలోని 4వ వార్డులో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమాల్లో దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని, వసతులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీపీ అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : ప్రజా పాలన గ్రామసభలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం, జైకేసారం గ్రామాల్లో శనివారం జరిగిన గ్రామసభల్లో వారు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ముత్యాల నాగరాజు, సర్పంచ్‌లు ఎలువర్తి యాదగిరి, కొర్పూరి సైదులు, ఎంపీటీసీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని 07, 08వ వార్డుల్లో శనివారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా పాలన ప్రత్యేకాధికారి పద్మజ, ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలరు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని పాటిమట్లలో నిర్వహించిన ప్రజా పాలనలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంపీఓ ఎండీ.రవూఫ్అలీ, సర్పంచ్ డి.మల్లేషం పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీ పరిధిలో శనివారం అన్ని వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలో చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, కొండగడపలో కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు ఎర్రబెల్లి మల్లమ్మ, లెంకల సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి.శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని మాసాన్‌పల్లి, వెల్మజాల గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, డీఎల్‌పీఓ కె.యాదగిరి, తహసీల్దార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : కాంగ్రెస్ ప్రభుత్వ చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం మండల కేంద్రంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీసీఓ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణ అన్నారు. శనివారం మండలంలో ప్రజా పాలనలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, సర్పంచ్‌లు జోజి, నారగోని అంజయ్య, పరమేష్, ఎంపీడీఓ, తహసీల్దార్, ఏఓ తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, ఎంపీడీఓ బాలశంకర్, ఏఈ వెంకటేశం, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచులు పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, రాములునాయక్, పగిళ్ల స్వప్నరాంరెడ్డి, వస్పరి పారిజాత మహేశ్, ఎంపీటీసీ రావుల శ్రీదేవిశేఖర్‌రెడ్డి, అమృత, యాదగిరి పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని రేవనపల్లి 10వవార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేకాధికారి దేవ్‌సింగ్, కమిషనర్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, మోటె రజిత రాజు, నాయకులు పాల్గొన్నారు.

సందేహాలపై అధికారులను సంప్రదించాలి

భువనగిరి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అందజేస్తున్న దరఖాస్తుల విషయంలో సందేహాలను ఉంటే అధికారులను సంప్రదించాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. శనివారం పట్టణంలో 17వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఆయన ప్రారంభించి మాట్లాడారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని రాచకొండ, కడిలబావితండా, గుజ్జ, మల్లారెడ్డిగూడెం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం శనివారం కొనసాగింది. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

6259 దరఖాస్తుల స్వీకరణ

బీబీనగర్ : మండలంలోని ప్రజా పాలనలో శనివారం వరకు 6259 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. శనివారం రాయరావుపేట, చిన్నరావులపల్లి, భట్టుగూడెం, నెమురగొముల గ్రామాల్లో ప్రజా పాలన సభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ అవసరం లేదు

భువనగిరిటౌన్ : ఆధార్ కార్డు అప్డేట్ అవసరం లేదని భువనగిరి ఆర్డీఓ అమరేందర్ తెలిపారు. శనివారం పట్టణంలోని పలు ఆధార్ కేంద్రాలను సందర్శించి ఆయన మాట్లాడారు.

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ మున్సిపాలిటీలో కొనసాగుతుంది. శనివారం 2, 11వ వార్డుల్లో ప్రజల నుంచి స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, చైర్‌పర్సన్ ఎరుకల సుధ ఆధ్వర్యంలో అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు.

● ఆధార్.. బేజార్

ఆధార్‌లో మార్పుల కోసం మీ సేవ, ఆధార్ నమోదు కేంద్రాల వద్ద శనివారం రద్దీ కొనసాగుతోంది. ఆరు గ్యారంటీకు దరఖాస్తు చేయడానికి అవసరమైన డాక్యుమెంట్ల కోసం జనం శ్రమిస్తున్నారు. అందులో భాగంగా ఆధార్ అప్‌డేట్ కోసం భువనగిరి, రామన్నపేట, భూదాన్‌పోచంపల్లిలో వేకువజామునుంచే జనం మీసేవ, ఆధార్ నమోదు కేంద్రాల వద్ద బారులుదీరుతున్నారు. సేవా కేంద్రాలను పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

– భువనగిరి టౌన్, భూదాన్‌పోచంపల్లి, రామన్నపేట



రామన్నపేట పోస్టాఫీస్ వద్ద ఉదయాన్నే క్యూలో నిల్చున్న ప్రజలు



భువనగిరిలోని ఆధార్ కేంద్రం వద్ద గుమ్మిగూడిన ప్రజలు



భూదాన్‌పోచంపల్లి : మీసేవ కేంద్రం ఎదుట బారులుదీరిన ప్రజలు

సంక్షిప్తంగా

మీసేవ కేంద్రాల తనిఖీ

రామన్నపేట : మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాలు, జిరాక్స్ సెంటర్లను మండల ఆర్ఐ శోభరాజేశ్వర్ శనివారం తనిఖీ చేశారు. ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులను విక్రయించకూడదని, ఆధార్ అప్డేట్‌కు నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులు తీసుకోకూడదని సూచించారు.

కవి జువ్వాజి మహేందర్‌కు సన్మానం

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కవి జువ్వాజి మహేందర్ ఉత్తమ రచయిత అవార్డు పొందడంతో శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దివ్యాంగుల సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బల్మూరి సుమన్‌రావు, గుత్తికొండ కిరణ్, మున్నా, సయ్యద్, మదర్‌పాషా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

మోటకొండూర్ : మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో శనివారం ఉదయం గురుస్వామి భాస్కరుణి రఘునాథరాజు ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు బచ్చ శ్రీశైలం, సిరబోయిన వెంకట్‌మల్లేష్, దయ్యాల పాండు, ఎగ్గిడి కృష్ణ, మహేందర్, రాజుగౌడ్, మహేష్ ఉన్నారు.

పాఠశాలలో కంటి వైద్యశిబిరం

భువనగిరి : పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో శనివారం రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 245మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు పక్కీరు కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బాలాజీ, హమీద్‌పాషా, సభ్యులు ఉపేందర్‌రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూరు గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. అదే విధంగా వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యుడు జయంత్‌కుమార్, హెచ్ఎం నగేష్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రీనాథ్ పాల్గొన్నారు.

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారం పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పద్మానగర్ కాలనీలో విశ్వకర్మ యోజన పథకంలో పేర్లను నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు చేతివృత్తుల వారు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రచ్చ శేఖర్, ఇడెం సాయి, రాజు పాల్గొన్నారు.